


# సీఎం రేవంత్ రెడ్డితోనే క్రీడలకు ప్రోత్సాహం

- చదువుతో పాటు క్రీడలలోనూ రాణించాలి
- స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం ప్రభాకర్

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 28:** గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్-2025 పోటీలు ఘనంగా ముగిశాయి. శుక్రవారం జరిగిన ముగింపు వేడుకల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, టీఎస్ కేడీఏ అధ్యక్షుడు, పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, కియో అధ్యక్షుడు భరత్ శర్మ, వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో బాక్సర్ నిఖత్ జరీన్, ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రీడలను ప్రోత్సహించే విధంగా మండల, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో క్రీడలను నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని సభాపతి గడ్డం ప్రసాద్ తెలిపారు. క్రీడలలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలు అందిస్తుందని చెప్పారు. గడిచిన పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో ఇంత గొప్ప పోటీలు



నిర్వహించుకోకపోవడం చాలా శోచనీయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో 2027లో జరిగే ఆసియా కరాటే పోటీలను హైదరాబాద్ వేదికగా నిర్వహించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో 29 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల నుండి 1500 మంది క్రీడాకారులతో ఘనంగా కరాటే పోటీలను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ఈ పోటీల ద్వారా మన అథ్లెట్ల అంకితభావం, నైపుణ్యాన్ని భారతదేశం అంతటా కరాటే సమాజాన్ని బలోపేతం చేస్తుందని వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ విజేత బాక్సర్ నిఖత్ జరీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ మూగల రఘునందన్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు భరత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సౌందర్య రాజన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నితిన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# డబ్ల్యూజేఐ ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు





**హైదరాబాద్ మార్చి 28 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ ) రూపొందించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగం, దైనందినిని రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు శుక్రవారం ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో డబ్ల్యూ జే ఐ ప్రతినిధులు వారిని కలిసి జర్నలిస్టుల సంక్షేమానికి యూనియన్ చేపట్టిన, చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. సమస్యల పరిష్కారానికి సహకరించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా మంత్రులు పాత్రికేయులకు, ప్రజలకు తెలుగు సంవత్సర శుభాభినందనలు తెలిపారు. సమస్యలపై పోరాటంలో తాము జర్నలిస్టుల వెంట కలిసి నడుస్తామని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ, ప్రధాన కార్యదర్శి నరేంద్ర భండారి, సీనియర్ ఉపాధ్యక్షుడు సంజయ్ సక్సేనాలు తమ సందేశాల్లో పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు , పాత్రికేయులకు వారు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పంచాంగం, దైనందిని ఆవిష్కరణ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జూభయ్యా, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, కార్యదర్శి క్రాంతి ముదిరాజ్, నగర అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు.



నవభూమి
హైదరాబాద్
29 మార్చి ,2025 శనివారం|పేజిలు:6
www.epaper.navabhoomi.in

# కోర్టును తప్పుదారి పట్టించి అక్రమంగా పొందిన ఫైనల్ డిక్రీలు చెల్లవు

- శంషిగూడ సర్వేనెంబర్ 57 సుబ్బారావు 7 ఎకరాల భూవివాదంపై హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు
- 2011లో హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఫైనల్ డిక్రీ తీర్పు రద్దు
- OSA no.2/2024 (C.S.NO.7 of 1958) ద్వారా దాఖలైన అప్పీల్
- భూ మాఫియాలకు గుణపాఠం చెప్పిన న్యాయస్థాన తీర్పు
- న్యాయవ్యవస్థను మోసం చేయడం కుదరదన్న హైకోర్టు

5

**భూమి శ్రీనివాస రెడ్డి-కూకట్‌పల్లి నవభూమి ప్రతినిధి**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కూకట్ పల్లి మండలం శంషీగూడ గ్రామ సర్వే నంబర్ 57 లోని సుబ్బారావుకు చెందిన 7 ఎకరాల ప్రభుత్వ భూమిపై అక్రమంగా పొందిన ఫైనల్ డిక్రీ రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ న్యాయమూర్తులు జస్టిస్ శ్రీ సుజయ్ పాల్, జస్టిస్ ఎన్.వి. శ్రావణ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం తాజాగా ఉత్తరువులను జారీ చేసింది. 1958 సివిల్ సూట్ నెం.7 కేసులో, 2011లో అప్లికేషన్ నెం.1043 ద్వారా భూ యాజమాన్య హక్కుల కోసం దరఖాస్తు చేశారు. దీనిపై హైకోర్టు సింగిల్ జడ్జి 2011 డిసెంబర్ 30న ఫైనల్ డిక్రీ జారీ చేశారు. అయితే, ఈ తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ **OSA NO.2/2024 (C.S.NO.7 of%** 1958) ద్వారా అప్పీల్ దాఖలైంది. ఈ అప్పీల్‌లో కోర్టును తప్పుదారి పట్టించి, తప్పుడు పత్రాలతో ఫైనల్ డిక్రీ పొందారని వాదనలు వినిపించబడ్డాయి. దీంతో ఆ డిక్రీ ని హైకోర్టు ధర్మాసనం తీర్పుతో రద్దయింది. 1982లో అన్‌రిజిస్టర్డ్ అమ్మకపు ఒప్పందం ఆధారంగా భూమిని అప్పగించారని, అయితే అది చట్టబద్ధంగా చెల్లుబాటు కాదని హైకోర్టు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం, రిజిస్ట్రేషన్ లేకుండా భూ హక్కులు బదిలీ కావని తేల్చింది. శంషీగూడ సర్వే నంబర్ 57 లోని భూమి అస్మాన్ జాహీ పైగ ఎస్టేట్‌లో భాగమని, సదరు భూమి ప్రభుత్వ భూమి (మక్తా)గా పరిగణించబడు తుందని హైకోర్టు తేల్చిచెప్పింది. కోర్టు నియమించిన రిసీవర్-కమ్-కమీషనర్ నివేదిక ఆధారంగా భూస్వామ్య హక్కులను గుర్తించగా, దానిని నిరాకరిస్తూ ఈ భూమి ప్రభుత్వానికి చెందినదేనని స్పష్టం చేసింది. 1958లో మొదలైన ఈ భూ వివాదం, దశాబ్దాల తర్వాత న్యాయం జరిగిందని హైకోర్టు అభిప్రాయపడింది.

**తప్పుడు పత్రాలతో న్యాయవ్యవస్థను మోసం:**

సర్వేనెంబర్ 57లోని 7 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా సొంతం చేసుకోవడానికి పి. వెంకటేశ్వర రావు మామ ఐన బి. సుబ్బారావు విఫల ప్రయత్నం చేశారు. చివరికి న్యాయవ్యవస్థను మోసం చేయడానికి కూడా తప్పుడు రిజిస్ట్రేషన్లు, నకిలీ అఫిడవిట్లు సమర్పించి, ప్రభుత్వ భూమిపై హక్కులు కలిగి ఉన్నట్లు




ప్రదర్శించేందుకు ప్రయత్నించారు. అయితే తాజా హైకోర్టు తీర్పుతో వారి కుట్ర బట్టబయ లైంది. కోర్టులను మోసం చేసి, తప్పుడు పత్రాలతో భూమిని దక్కించుకోవడానికి చేసిన యత్నాలను న్యాయ స్థానం తీవ్రంగా తప్పుబట్టింది. దీంతో వెంకటేశ్వరరావు మామ అయిన బి. సుబ్బారావు ప్రభుత్వ భూమి ఆక్రమణ కోసం చేసిన ప్రయత్నం విఫలమైంది. కాగా హైకోర్టు ధర్మాసనం తాజా తీర్పు ప్రకారం...శంషిగూడ సర్వే నెంబర్ 57 లో భాగమైన 7 ఎకరాల భూమి, ప్రభుత్వ సొంతమేనని, 2011లో సింగిల్ జడ్జి ఇచ్చిన ఫైనల్ డిక్రీను రద్దు చేస్తూ, ఆ భూమిపై ఎటువంటి ప్రైవేట్ హక్కులు లేవని తేల్చి చెప్పడంతో వారికి చుక్క ఎదురయింది.

**భూ కబ్జాదారుల అరాచకాలు ఎన్నో....**

భూ కబ్జాదారులు ఇప్పటివరకు అనేక వ్యవస్థలను ప్రభావితం చేస్తూ...కిరాయి గుండాలతో ఎన్నో అరాచకాలను, దౌర్జన్యాలను స్థానికులపై ప్రదర్శించారు. ఏళ్ల తరబడి మౌలిక వసతులతో నివాసాలు ఉంటున్న ఇండ్లను పట్టపగలు జెసిబిలతో కూల్చివేస్తూ, పోలీసులతో కుమ్మక్కై ఎస్సీ, ఎస్టీ కేసులతో పాటు పదుల సంఖ్యలో అక్రమ కేసులను బాధితులపై బనాయించారు. సైబరాబాద్, బాలానగర్ డివిజన్ డిసిపి పరిధిలో ఉన్న స్థానిక పోలీస్ అధికారులు సివిల్ వ్యవహారాల్లో తల దూర్చారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. వారు బాధితులను మానసికంగా వేధించారనే విమర్శలు ఉన్నాయి.

## ఇఫ్తార్ విందుకు హాజరైన మాజీ చైర్మన్ చంద్రారెడ్డి



**నాగారం, మార్చి28,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి చౌరస్తాలో శుక్రవారం సంధాని మజీద్ లో ఇఫ్తార్ విందు పార్టీకి హాజరైన మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ సాయినాథ్ గౌడ్, అబీబు భాయ్, ఖాజా పాషా, ఎండి జలీల్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు

## శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీల లెక్కింపు



**కుషాయిగూడ, మార్చి28,(నవభూమి న్యూస్):** కుషాయిగూడ శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీలను దేవాదాయ శాఖ పర్యవేక్షణాధికారి సి హెచ్.ప్రణీత్ కుమార్ సమక్షంలో శుక్రవారం హుండీలను విప్పి లెక్కించగా రూ.7,19,955/- లు ఆదాయంగా రావడం జరిగినది. ఈ హుండీ ల లెక్కింపు నందు ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ సంకూరి శ్రీనివాస్ గౌడ్, కార్యనిర్వాహణాధికారి యం. వీరేశం, తాళ్ళ వెంకటేష్ గౌడ్, ప్రేమ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, రఘుపతి గౌడ్, ఆర్.కే. లక్ష్మీ నారాయణ, అమరా చారి, ఉమా సేవకురాలు, మహిళా సభ్యులు, దేవస్థాన అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జైబాపు-జైభీమ్ జై సంవిధానంలో కాంగ్రెస్ నాయకులు

**కుత్బుల్లాపూర్ - మార్చి 28:(నవభూమి ప్రతినిధి):** ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ మహాత్మా గాంధీ బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆలోచనా విధానాలను ప్రజలకు చేరవేసేందుకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డిఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఏబీవీపీ నిరసన

- **400 ఎకరాల భూమిని విక్రయించడం మానుకోవాలి**
- **సీఎం వ్యాఖ్యలను ఖండించిన జాతీయ కన్వీనర్ బాలకృష్ణ**



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 28:** సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకంపై ముఖ్యమంత్రి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. శుక్రవారం గచ్చిబౌలిలోని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం మెయిన్ గేట్ వద్ద ఆందోళన నిర్వహించి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సెంట్రల్ యూనివర్సిటీల ఏబీవీపీ నేషనల్ కన్వీనర్ బాలకృష్ణ




మాట్లాడుతూ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూముల్లో పులులు లేవు, జింకలు లేవు, గుంట నక్కలు మాత్రమే ఉన్నాయనడం సిగ్గుచేటు అని విమర్శించారు. 400 జింకలు ఉన్న ఈ ప్రాంతంలో ఏమీ లేవు అనడం సీఎం అవివేకానికి నిదర్శనమన్నారు. యూనివర్సిటీలో వైవిధ్యమైన వన సంపదతో కూడిన చెట్లు ఉన్నాయని, చిరుత పులులు తిరుగుతున్నాయనే సమాచారం ఉందని, స్టార్ తాబేళ్లు కూడా ఉన్నాయని ఇలాంటి పరిస్థితుల్లో భూములు ఎందుకు అమ్ముతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధమైన ఎన్ఎస్ యుఐ సంఘమే గుంట నక్కలు అని, ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీకి 2374 ఎకరాల భూములు ఉన్నాయని, అందులోని 400 ఎకరాలు అమ్మాలని ప్రయత్నించడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. కొన్ని విద్యార్థి సంఘాలను అడ్డుపెట్టుకుని డ్రామాలు ఆడుతున్నారన్నారని, విద్యార్థి సంఘాల పవర్ ఏంటో సీఎంకు చూపిస్తామని ఏబీవీపీ జాతీయ కన్వర్ బాలకృష్ణ హెచ్చరించారు

# సహకార సంఘాలతోనే రైతుల సమగ్రాభివృద్ధి

- **ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**
- **తుర్క యాంజాల్ ఎఫ్ఎస్ సీఎస్ 52వ సర్వ సభ్య సమావేశం**



**ఇబ్రహీంపట్నం, మార్చి 28 (నవభూమి ప్రతినిధి):** సహకార సంఘాలతోనే రైతుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్క యాంజాల్ మున్సిపల్ కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం 52వ మహాజన సభ సమావేశం రాష్ట్ర సహకార ఏపేక్స్ బ్యాంకు వైస్ చైర్మన్, సంఘం చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని, సకాలంలో పంట రుణాలు అందించడం ద్వారా రైతులు పంటలు వేసుకోగలుగుతున్నారని అన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘాల బలోపేతానికి తోడ్పాటు అందించాలని సూచించారు. రైతుల శ్రేయస్సు కోసం సహకార సంఘాలు అన్ని విధాలుగా పనిచేస్తున్నాయని గుర్తు చేశారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను





ప్రవేశపెడుతోందని చెప్పారు. వాటిని ప్రతి రైతుకు చేర్చేందుకు సహకార సంఘాలు వారధిగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు. చిన్న, సన్నకారు రైతులకు సహకార సంఘాలతోనే మేలు జరుగుతుందని చెప్పారు. సహకార సంఘాలలో సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరూ సంఘాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు సంజీవ్ రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, భీమ్ రెడ్డి, సొసైటీ సీఈఓ వై రాందాస్, నాయకులు ధనరాజ్ గౌడ్, డైరెక్టర్, సిబ్బంది, రైతుల పాల్గొన్నారు

# సమస్యలో పరిష్కారానికి కృషి : కొలను

**కుత్బుల్లాపూర్ - మార్చి 28:(నవభూమి ప్రతినిధి)**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వివరించుకోవడం జరిగింది. మరికొందరు ఆహ్వాన పత్రికలు అందజేశారు. మరియు సమస్యలను పరిష్కరించినందుకు కృతజ్ఞతగా శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. దీనికి కెఎస్ఆర్ మీకు ఎల్లవేళలా నేను అందుబాటులో ఉండి మీ సమస్యలను నా సమస్యలుగా తలచి ఎంతవరకు న్యాయం చేయగలిగితే అంతవరకు న్యాయం చేస్తాను మీకు అండగా ఉంటాను అని చెప్పడం జరిగింది



## దేవాలయం ప్రారంభోత్సవానికి మాజీ వార్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్‌కు ఆహ్వానం



**నాగారం,మార్చి28,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపల్ పరిధిలోని వెస్ట్ గాంధీ నగర్ లో నూతనంగా నిర్మించిన దేవాలయం ప్రారంభోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ వార్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్‌ను శుక్రవారం దేవాలయం అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు కలిసి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన స్టడ్స్ యాక్సెసరీస్

**హైదరాబాద్ 28 మార్చి ( నవభూమి ):** ద్విచక్ర వాహన హెల్మెట్ల తయారీ సంస్థ స్టడ్స్ యాక్సెసరీస్ లిమిటెడ్ తమ ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను (డీఆర్‌హెచ్‌పీ) మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకు (సెబీ) సమర్పించింది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా కంపెనీ నిధులు సమీకరించనుంది. ఇందుకోసం ఆఫర్ ఫర్ సేల్ విధానంలో 77,86,120 షేర్లను విక్రయించనుంది. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 5గా ఉంటుంది. ఈ ఇష్యూకి ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్ లిమిటెడ్ సంస్థలు, బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో ఆదాయాలపరంగా భారత్‌లో అతి పెద్ద ద్విచక్ర వాహన హెల్మెట్ల తయారీ సంస్థగా, 2024 క్యాలెండర్ సంవత్సరంలో వాల్యూమ్స్‌పరంగా ప్రపంచంలోనే అతి పెద్ద ద్విచక్ర వాహన హెల్మెట్ల తయారీ సంస్థగా స్టడ్స్ నిలిచింది (మూలం: కేర్ నివేదిక). స్టడ్స్ మరియు ఎస్ఎంకే బ్రాండ్స్ కింద కంపెనీ హెల్మెట్లను తయారు చేస్తోంది. అలాగే స్టడ్స్ బ్రాండ్ కింద ద్విచక్ర వాహనాల యాక్సెసరీలు (గ్లవ్స్, హెల్మెట్ లాకింగ్ డివైజ్‌లు, రెయిన్ సూట్స్ మొదలైనవి) కూడా తయారు చేస్తోంది. దేశవ్యాప్తంగానే కాకుండా అమెరికా, ఆసియా, యూరప్‌వ్యాప్తంగా అంతర్జాతీయంగా 70 దేశాల్లో విక్రయిస్తోంది

## హుడా మాజీ డైరెక్టర్ ఎన్ వీరేశం యాదవ్ సతీమణి రుక్మిణి మృతి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నివాళి



**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** హుడా మాజీ డైరెక్టర్ మల్కాజిగిరి నియోజకవర్గం సీనియర్ నాయకుడు ఎన్ వీరేశం యాదవ్ సతీమణి రుక్మిణి గురువారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం వీరేశం యాదవ్ ఇంటికి వచ్చి ఆయన సతీమణి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు వీరేశం యాదవ్ ఇంటికి వచ్చి మృతదేహం వద్ద నివాళులర్పించారు

# ప్రజా హృదయాలను పరవశింపచేసేవాడు కవి

■ చందానగర్‌లో ఉగాది కవి సమ్మేళనం






**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 28:** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని చందానగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో శుక్రవారం కవి సమ్మేళనం నిర్వహించారు. పాలకమండలి సహకారంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో కవిసమ్మేళనం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు సుదర్శన సత్యసాయి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కవి సమ్మేళనాన్ని ప్రారంభించారు. కళాసింధు డాక్టర్ ఆలపాటి అధ్యక్షత వహించిన ఈ కవి సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హోస్యబ్రహ్మ, పాత్రికేయులు డాక్టర్ శంకరనారాయణ, అతిథులుగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆచార్య బాశెట్టి లత, శతావధాని డాక్టర్ ములుగు అంజయ్య, చిత్రకవితా సామ్రాట్ చింతా రామకృష్ణారావు, సంచాలక చక్రవర్తి కటకం వెంకటరామ శర్మ, ఆర్కిటెక్ట్ యెందూరి సురేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలను నిర్వహించడం అనాదిగా వస్తున్న సనాతన సాంప్రదాయం అని తెలిపారు. ఉగాది నక్షత్ర గమనానికి ప్రతీక అని, తన ఊహాశక్తి, కల్పనాశక్తులనే మనో నేత్రాలతో దేనినైనా దర్శించి ముగ్ధ మనోహరంగా, సరళంగా, భావయుక్తంగా, వచన, పద్యరూపాలలో వెల్లడించే వాడే కవి అని వివరించారు. కవి నిత్య నూతన సృష్టి చేస్తూ ఉంటాడని, ఈ వసంత రుతువు నిత్య నూతనానికి ప్రతీక అని, వసంత కాలమున కలిగేటటువంటి సహజ సిద్ధమైన, ప్రకృతి పరమైన మార్పులకు అనుగుణంగా నూతన ఉత్తేజంతో ప్రతిక్షణం కవిత్వాన్ని పండిస్తాడని పేర్కొన్నారు. ఈ వసంతంలో మావిచిగురు తినిన కోయిల ఎలా హృద్యంగా కూస్తూ ఉంటుందో, కవి కూడా నిరంతరం తన రసాత్మకమైన కవితాగానం చేస్తూ అందరినీ ఆనందడోలికలలో ముంచెత్తుతూ హృదయాలను పరవశింప చేస్తుంటాడని అన్నారు. ఈ సందర్భంగా సుప్రసిద్ధులైన 63 మంది కవి కోకిలలు తమ కవితా మాధుర్యాన్ని వినిపించి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. అనంతరం అతిథులను, కవులను సాంప్రదాయబద్ధంగా వేద మంత్రాలతో శాలువా, పగిడి, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమం ఆర్కిటెక్ట్ యెందూరి సురేష్ బాబు సౌజన్యంతో నిర్వహించిన ఈ కవి సమ్మేళనం కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, వాణీ సాంబశివరావు, అమ్మయ్య చౌదరి, పాలెం శ్రీను, జనార్ధన్, జిల్ మల్లేష్, సందూరి వెంకటేశ్వర రాజు, శివరామకృష్ణ, జివి రావు, సత్యనారాయణ, భమిడిపాటి, దేవాలయ పాలకమండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హత్యకేసును ఛేదించిన సనత్‌నగర్ పోలీసులు




**కుత్బుల్లాపూర్- మార్చి 28:(నవభూమి ప్రతినిధి)-** సనత్‌నగర్ పియస్ పరిదిలో జరిగిన మహిళ సంచలనాత్మక హత్య కేసును ఛేదించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు..ఈ నెల 26 రాత్రి 1050 గంటలకు భరత్ నగర్ బ్రిడ్జి కింద చికెన్ షాప్ సమీపంలోని గేటు వద్ద ఒక గుర్తు తెలియని మహిళ నగ్నంగా చనిపోయి ఉందని షేక్ నయీమ్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న సనత్‌నగర్ పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో గుర్తు తెలియని మహిళ 55, సంవత్సరాలుగా గుర్తించారు.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.సమీపంలోని సిసి కెమరా విజ్యువల్ ఆధారంగా దర్యాప్తులో నిందితుడిని జనగాం జిల్లా బచ్చన్నపేట గ్రామానికి చెందిన కొమ్మరాజు కనకరాజు రాజుగా గుర్తించి ఈరోజు ఉదయం బాలనగర్ శోభన బస్ స్టాప్ దగ్గర సనత్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు..
నిందితుడు బాలానగర్ పియస్ పరిదిలో దొంగతనం కేసులో 6 నెలలు జైలు శిక్ష అనుభవించిన పాత నేరస్థుడిగా గుర్తించారు..పోలీసుల విచారణలో ఇద్దరూ పరస్పరంగా లైంగిక సంబంధం పెట్టుకున్నట్లు తేలింది. వారిద్దరూ దాదాపు గంట పదిహేను నిమిషాల పాటు లైంగిక సంబంధం పెట్టుకున్నారు.ఆ సమయంలో మహిళ కేకలు వేయడంతో ఆమె ఛాతీపై కూర్చొని పిడికిలితో దెబ్బలు వేసి హత్యకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు .. 103(1) బిఎన్ఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి నిందితుని రిమాండుకు తరలిస్తున్నట్లు బాలనగర్ %ణజూ% సురేష్ కుమార్ తెలిపారు..హత్య గావింప బడిన మహిళను గుర్తించడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు.

# మహనీయుల జయంతి ఏర్పాట్లకై వినతి

■ మాల సంఘాల నేతల ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి పత్రం



**ఉప్పల్, నవభూమి, మార్చి 28-** ఏప్రిల్ మాహనీయుల జయంతి మాసం దృష్టిలో పెట్టుకుని, ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ఉన్న మహనీయులైన పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది జయంతి ఉత్సవాలకు కావాల్సిన ఏర్పాట్లను చేయాలని షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఉప్పల్ సర్కిల్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శేఖర్ మాస మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారిక కార్యక్రమాలు అయిన మహనీయుల జయంతిని పురస్కరించుకుని విగ్రహాలను, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి, నూతన రంగులు పూలమాలలతో ముస్తాబు చేసి, సరిపడా పూలమాలలు సిద్ధం చేయాలని కమీషనర్ కు సూచించారు. ప్రభుత్వం తరపున చేయాల్సిన అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం మాల సంఘాల నేతలు సందీప్ భూషణ్, నీరుడు అంజన్ కుమార్, కొండ్ర రాములు, రామ సర్వయ్య, కొంగర రామచందర్, శ్రీనివాస్, వడ్డేపల్లి వెంకటేష్, కొండ్ర లింగస్వామి(జానీ) తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో సారి అధ్యక్షునిగా గెలిచిన గుడ్డి బాలరామ్



**కుత్బుల్లాపూర్ - మార్చి 28:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి హోర్జన్ బస్తీ లో నూతనంగా జరిగిన బస్తీ సంక్షేమ సంఘ%శీ% ఎన్నికలలో 4వ సారి బస్తీ అధ్యక్షులు గా విజయం సాధించిన గుడ్డి బలరాంకి,జనరల్ సెక్రటరీ బాలరాజ్ కి,క్యాషియర్ గుడ్డి పరమేష్ గకి బస్తీ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి నూతన కమిటీ బస్తీ అభివృద్ధికి కృషి చేస్తూ బస్తిలో ఉన్న సమస్యలను 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి దృష్టికి తీసుకురావాలని బస్తీ కమిటీ సభ్యులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమంలో నార్లకంటి దుర్గయ్య,పెద్దింటిసాయిలు, సత్యనారాయణ, శ్రీహరి, గోపాల్, అంజయ్య, ప్రసాద్ శర్మ, శ్రావణ్ గౌడ్, సందీప్ గౌడ్, మహేష్ గౌడ్,, ఉపేందర్, రవీందర్ ,చింటూ,రామ్మూర్తి, అంజి, రాజు, తదితరులు పాల్గొన్నారు

# సీఎం సహాయనిధి పేదలకు వరం

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - మార్చి 28:(నవభూమి ప్రతినిధి)** గాజుల రామారం డివిజన్ ఇందిరా నగర్ ప్రాంతానికి చెందిన అల్లుకుటూర్ విజయ్ కుమార్ తండ్రి అల్లుకుటూర్ ముత్తు స్వామి (58) ఆరోగ్య పరిస్థితిపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని ఆశ్రయించగా వారి ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితిపై చలించిన ఎమ్మెల్యే గారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అల్లుకుటూర్ విజయ్ కుమార్ తండ్రి అల్లుకుటూర్ ముత్తు (2,00,000/-) కి ఎల్ఓసీ మంజూరు చేయించగా ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ లబ్ధిదారునికి ఎల్ఓసీ చెక్కును పంపిణీ చఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ.ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది, ఆరోగ్య భరోసానిచ్చేది ముఖ్యమంత్రి సహాయనిధి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, కుత్బుల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు ఎర్వ సాయికిరణ్, ఇమ్రాన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన లక్ష్మీ గణపతి ఆలయా మండల పూజ

**కుత్బుల్లాపూర్ - మార్చి 28:(నవభూమి ప్రతినిధి)** సూరారం 129 డివిజన్ పరిధిలోని వైష్ణవి నగర్ లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నూతనంగా నిర్మించిన లక్ష్మీ గణపతి ఆలయా మండల పూజ మరియు అన్నదాన కార్యక్రమాన్ని పురస్కరించుకొని బిఆర్ ఎస్ పార్టీ ర్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు యాదిరెడ్డి గారు, నాగభూషణం , చంద్రశేఖర్ రెడ్డి అప్పరావు తాటి రవి కుమార్ , కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# రంజాన్ పండుగకు సకల సౌకర్యాలు

■ **జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి**





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 28:** రంజాన్ పండుగను పురస్కరించుకొని మసీదుల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు వసతులను కల్పిస్తామని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల నిర్వహణకు ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలను జిహెచ్ఎంసి తరపున కల్పిస్తామని అన్నారు. జోన్ పరిధిలోని మాదాపూర్ డివిజన్ లోని కాకతీయ హిల్స్ అలంగీర్ మసీదును అధికారుల బృందం, ట్రస్ట్ సభ్యులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ మసీదు వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలని, పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. వీధి దీపాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని, గుంతలు పడ్డ రహదారులకు తక్షణ మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని మసీదుకు ప్రార్థనలు చేసేందుకు ముస్లింలు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. కాకతీయ హిల్స్ రోడ్ నెంబర్ 11 నుండి గుట్టల బేగంపేట్ శ్రావణి హాస్పిటల్ వరకు రహదారి అనుసంధాన నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. పనులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు. మియాపూర్ ప్రాంతంలో ఉన్న పెదకుడి చెరువు, పటేల్ చెరువు, కుడికుంట చెరువులను పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ పి.మోహన్ రెడ్డి, ఎసిపి ఇ.నాగిరెడ్డి, డీఈ శ్రీదేవి, వైద్యాధికారి డాక్టర్ కెయస్ రవి, ఏఈ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారం అందుకున్న దార్ల శ్రీనివాస్

■ **ఉత్తమ జర్నలిస్టుగా దార్ల శ్రీనివాస్‌కు దక్కిన అరుదైన గౌరవం**



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** తాను నమ్ముకున్న జర్నలిజం వృత్తిని దైవంగా భావించి రెండు దశాబ్దాలకు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ ప్రజా సమస్యలపై వార్త కథనాలు రాసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ జర్నలిజం వృత్తికి వన్నె తీసుకు వస్తున్న నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం అంగడి కుర్మపల్లి గ్రామానికి చెంది, ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా హయత్ నగర్‌లో నివసిస్తున్న తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ, ప్రజా జ్యోతి దినపత్రిక రిపోర్టర్ దార్ల. శ్రీనివాస్ కు తెలుగు ఉగాది బిజినెస్ ఇన్ ఫ్లూ యన్సర్స్ అవార్డు 2025 వరించింది. భారత్ టుడే న్యూస్ ఛానల్, ప్రజా జ్యోతి, ఇండియన్ క్రానికల్, యోయో టీవీ,ఎస్ బి ఎం ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో గురువారం తెలుగు ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు,ప్రజా జ్యోతి రిపోర్టర్ దార్ల.శ్రీనివాస్ సేవలను గుర్తించి ఉత్తమ జర్నలిస్టుల కోటాలో ఉగాది పురస్కారాల కమిటీ నిర్వాహకుల చేతుల మీదుగా ఆయనకు ఉగాది పురస్కారాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా దార్ల.శ్రీనివాస్ ఉగాది పురస్కారాల కార్యక్రమంలో తన పేరును చేర్చడం పట్ల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ముఖ్య అతిథులను,జర్నలిస్టులను విశేషంగా ఆకట్టుకున్నాయి

# బిఎస్ఈలో లిస్ట్ అయిన ప్రచయ్

# క్యాపిటల్ యొక్క సెక్యూర్డ్ ఎన్‌సిడిల పబ్లిక్ ఇష్యూ



**ఖైరతాబాద్ మార్చి 28 (నవభూమి ప్రతినిధి)-** ఆర్ బీఐ-నమోదిత నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ - ఇన్వెస్ట్‌మెంట్ అండ్ క్రెడిట్ కంపెనీ ( ఎన్ బి ఎఫ్ సి. ఐ సి సి) అయిన ప్రచయ్ క్యాపిటల్ లిమిటెడ్, కొత్త పెట్టుబడి అవకాశాలను తీసుకువస్తూ , దాని సెక్యూర్డ్, రేటెడ్, రిడీమబుల్ నాన్-కన్వర్టబుల్ డిబెంచర్లు (.ఎన్ సి డి లు)ను బిఎస్ఈ లిమిటెడ్‌లో అధికారికంగా లిస్ట్ చేసింది. పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూపుతూ , కంపెనీ తమ పబ్లిక్ ఇష్యూను 106% సబ్‌స్క్రిప్షన్‌తో విజయవంతంగా ముగించింది. ఫిబ్రవరి 28, 2025న ప్రారంభమైన ఈ ఇష్యూ, రూ. 50 కోట్లు (గ్రీన్‌షూ ఆప్షన్ మినహా) సేకరించడం లక్ష్యంగా పెట్టుకుంది మరియు మార్చి 13, 2025న ముగిసింది. క్రిసిల్ ద్వారా బి బి బి -/స్టేబుల్-రేటింగ్ పొందిన ఈ ఎన్ సిడి. లు, నెలవారీ వడ్డీ చెల్లింపులతో సంవత్సరానికి ఆకర్షణీయమైన 13% రాబడిని అందిస్తాయి, సురక్షితమైన స్థిర-ఆదాయ మార్గాలను కోరుకునే పెట్టుబడిదారులకు ఒక ఆకర్షణీయమైన ఎంపికను అందిస్తాయి.లిప్రచయ్ క్యాపిటల్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ గిరీష్ మురళీధర్ లఖోటియా మాట్లాడుతూలి "బిఎస్ఈ లిమిటెడ్‌లో మా సెక్యూర్డ్ నాన్-కన్వర్టిబుల్ డిబెంచర్లు ( ఎన్ సి డి. లు) విజయవంతంగా లిస్ట్ చేయటం, ప్రచయ్ క్యాపిటల్ లిమిటెడ్‌లోని మా అందరికీ చాలా సంతోషంగా ఉంది. ఈ ఎన్ సి డి జారీ మా విస్తరణ వ్యూహంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. నిర్మాణాత్మక కార్పొరేట్ రుణాలు , ప్రైవేట్ రుణ పెట్టుబడులపై దృష్టి సారించటంతో, స్థిరమైన, పోటీతత్వ రాబడిని అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము.." అని అన్నారు. మార్కెట్ హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, ప్రచయ్ క్యాపిటల్ యొక్క తొలి పబ్లిక్ ఇష్యూకు అపూర్వ ప్రతిస్పందన కంపెనీ లక్ష్యం,పెట్టుబడి తీరు పై బలమైన మార్కెట్ విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన నొక్కి చెప్పారు

# భగత్ సింగ్ నగర్‌లో రూ. 23 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :-** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో 23 లక్షల రూపాయల వ్యయం తో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులను శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ భగత్ సింగ్ నగర్ లో అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమం లో డి. ఈ మహేష్, ఏ. ఈ నవీన్,, రమేష్ బీజేపీ నాయకులు సంతోష్, శ్రీదేవి, మురళి, నందు, మాధవ్, నిర్మలమ్మ , కమల, వినోద్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు అభినందనీయం



**కుత్బుల్లాపూర్ - నవభూమి ప్రతినిధి)** నూతన కార్యవర్గం సభ్యులను అభినందించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్" నూతన కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులకు నా శుభాకాంక్షలు. కుత్బుల్లాపూర్ గ్రామ సమస్యలను తమ సమస్యలుగా భావించి సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సీనియర్ సిటిజన్స్ సభ్యుల సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్. నరసింహారెడ్డి, సలహాదారులు జి. బలవంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి ఆర్. మురళి గౌడ్, ముఖ్య ఉపాధ్యక్షులు లింగం గౌడ్, ఉపాధ్యక్షులు ఎన్. నాగేష్ కుర్మ, సమీక కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణాచారి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ఎంసీ డివిజన్ అధ్యక్షులు సతీష్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - మార్చి 28:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ అధ్యక్షులు సతీష్ రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసీ నాయకులు బొబ్బ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సర్కిల్లో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను కూల్చేయ్యండి

■ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ డిమాండ్





**కుత్బుల్లాపూర్ -మార్చి28:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్- గాజుల రామారం సర్కిల్లో అనుమతులు లేకుండా ప్రభుత్వ ప్రైవేటు భూములలో అనేక నిర్మాణాలు వెలుస్తున్నాయని, వీటివల్ల ప్రభుత్వం ఆదాయానికి గండిపడటమే కాకుండా రానున్న రోజుల్లో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని కాబట్టి సర్కిల్లో అక్రమంగా నిర్మాణం అవుతున్నటువంటి ఇండ్లను అదేవిధంగా మున్సిపల్ పర్మిషన్ ప్రకారం రెండంతస్తులు కాకుండా ఒక్కొక్కరు నాలుగు, ఐదు అంతస్తులను నిర్మిస్తున్నారని, అంతేకాకుండా కొంతమంది రోడ్డుపైకి గల్లీల లోపలికి స్లాబులు వేసి అంబులెన్సులు, ఫైర్ కంట్రోల్ వాహనాలు లాంటివి రాలేని పరిస్థితి ఏర్పడ్డాయని, గత ప్రభుత్వ హాయంలో ఇటువంటి నిర్మాణాలు రాజకీయ లేక ప్రజాప్రతినిధుల అండ తో బాగా వెలిశాయని నేడు అదే కొనసాగుతుందని దానిని వెంటనే అరికట్టాలని నేడు సిపిఐ నాయకత్వం గాజులరామారం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి, కుత్బుల్లాపూర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ నరసింహ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ప్రతినిత్యం ఏదో ఒక విధంగా మున్సిపల్ సిబ్బంది అన్ని ప్రాంతాలలో పర్యటిస్తూనే ఉంటారని అటువంటి సమయంలో వారి దృష్టికి వచ్చినటువంటి అక్రమ నిర్మాణాలను తెలుసుకొని ఎవరు ఫిర్యాదు చేసినా చేయకపోయినా వెంటనే ఆ నిర్మాణదారునికి నోటీసులు పంపించి తగు చర్యలు తీసుకోవాలని ఒకవేళ అలాంటి చర్యలు తీసుకోకపోతే ఆ నిర్మాణదారులతో మున్సిపల్ అధికారులు అయ్యారని సిపిఐ భావిస్తే మాత్రం దానిపైన మున్సిపల్ జోనల్ కమిషనర్ గారికి అధికారుల పైనే ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కొంతమంది కిందిస్థాయి మున్సిపల్ సిబ్బంది నిర్మానుదారులతోటి ఫిర్యాదు చేసిన వారి సమాచారాన్ని ఇచ్చి వారితో మాట్లాడుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని చెప్పడం వల్ల కొంతమంది దళారులు అదేపనిగా నిర్మాణాల పైన ఫిర్యాదు చేసి ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేసి అందులో కొంత మొత్తం ఆ సిబ్బంది కూడా ఇస్తున్నారని ప్రజలు భావిస్తున్నారని అన్నారు.

కావున మున్సిపల్ సిబ్బందికి అందరికీ సరైన ఆదేశాలు జారీ చేసి అటువంటి అక్రమాలకు పాల్పడకుండా భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని అక్రమ నిర్మాణాలను అరికట్టాలని కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, గుట్ట శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, ప్రభాకర్, జంబు పాల్గొన్నారు.

# కోర్టును తప్పుదారి పట్టించి అక్రమంగా పొందిన ఫైనల్ డిక్రీలు చెల్లవు

**(1వ పేజీ తరువాయి)** దీంతో న్యాయం కోసం పోలీసు అధికారులపై బాధితులు ఉన్నత న్యాయస్థానాన్ని సైతం ఆశ్రయించారు.

**భూ మాఫియాలకు చెంపపెట్టుగా హైకోర్టు తీర్పు:**

భూ కబ్జాదారులు అక్రమంగా ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నా, న్యాయవ్యవస్థ ఎప్పటికైనా న్యాయం చేస్తుందని మరోసారి రుజువైంది. హైకోర్టు తాజా తీర్పుతో భూ మాఫియాలకు గట్టి దెబ్బపడింది. ప్రభుత్వ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నించడం, న్యాయవ్యవస్థను మోసం చేయడానికి తప్పుడు పత్రాలను సమర్పించడం క్షమించరాని నేరం గా కోర్టు భావించింది. అంతేకాకుండా, భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ తీర్పు భూ మాఫియాలకు గుణపాఠమని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇటువంటి తీర్పులు భూ అక్రమాలకు అడ్డుకట్ట వేస్తాయని, ప్రభుత్వ భూముల రక్షణకు ఇవి మార్గదర్శకంగా నిలుస్తాయని, న్యాయ నిపుణులు వ్యాఖ్యానించారు. న్యాయ వ్యవస్థ ఆలస్యంగా స్పందించినా, చివరికి న్యాయం తప్పక జరుగుతుందన్న నమ్మకాన్ని ఉన్నత న్యాయస్థానం మరోసారి ప్రదర్శించింది.

# బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ను కలిసిన మాదిగ చైతన్య సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం



**కుత్బుల్లాపూర్ - మార్చి 28:(నవభూమి ప్రతినిధీ)** పేట్ బం బాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాదిగ చైతన్య సంక్షేమ సంఘం నూతన కమికటీ అధ్యక్షులు జి.బలరాం, ప్రధాన కార్యదర్శి బి.బాలరాజు కోశాధికారి జి.పరమేష్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పి.సాయిలు, కె.యాదగిరి, ఏ.అంజనేయులు, కె.గోపాల్ జీ.యాదగిరి ఏ.సత్యనారాయణ, డప్పు రవీందర్, పి. శ్రీహరి జీ.రామ్మూర్తి, కే.రాజు, జి. ఉపేందర్, ఏ.చింటూ, ఏ.వెంకటేష్, మరియు కమిటీ గౌరవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరికి అందుబాటులో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - మార్చి 28:(నవభూమి ప్రతినిధీ)** ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు మర్యాద పూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. ప్రజా సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికై పాటుపడుతూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.

# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ బోడుప్పల్‌లో విద్యార్థులకు బోర్డు స్థాయి అనుభవం

## తల్లిదండ్రుల సమక్షంలో ప్రత్యేక పరీక్షా కార్యక్రమం

**హైదరాబాద్/బోడుప్పల్-నవభూమిప్రతినిధి:** విద్యార్థుల విద్యా ప్రగతిని మెరుగుపరిచే లక్ష్యంతో, లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ బోడుప్పల్ బ్రాంచ్‌లో సోమవారం రోజు ఒక విశేషమైన అకడమిక్ కార్యక్రమం నిర్వహించ బడింది. 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు పదవ తరగతి బోర్డు ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షను నిర్వహించడానికి ప్రధాన ఉద్దేశం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి జ్ఞానాన్ని విస్తరించడం, బోర్డు స్థాయి పరీక్షా అనుభవాన్ని ప్రత్యక్షంగా అందించడం.
ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని మరింత వినూత్నంగా మార్చేందుకు, విద్యార్థుల తల్లిదండ్రులను పర్యవేక్షకులుగా ఆహ్వానిం చడం జరిగింది. తల్లిదండ్రుల సమక్షంలో పరీక్ష నిర్వహించడం ద్వారా, పరీక్షా వాతావరణంలో క్రమశిక్షణను పెంపొందిం చడం మాత్రమే కాకుండా, తల్లిదండ్రులు పాఠశాల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలపరచడం సాధ్యమైంది. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు, తమ పిల్లలు భవిష్య త్తులో ఎదుర్కొనే బోర్డు పరీక్షల పద్ధతులను అర్థం చేసుకోవడంతో పాటు, వారి అకడమిక్ ప్రగతిపై స్పష్టమైన అవగాహన పొందగలిగారు.

**విద్యార్థులకు ప్రోత్సాహకంగా డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి సందేశం**

ఈ ప్రత్యేక కార్యక్రమానికి హాజరైన లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ అధినేత, లయన్ విద్యారత్న, తెలంగాణ గ్రీన్ అంబాసిడర్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించ డమే నా ముఖ్య లక్ష్యం. బోర్డు స్థాయి పరీక్షలను ముందుగానే అనుభవిం చడం ద్వారా విద్యార్థులు భయాన్ని అధిగమించి, భవిష్యత్తులో మరింత ధైర్యంగా ముందుకు సాగగలుగుతారు" అని అన్నారు. ఆయన విద్యార్థులను ప్రోత్సహిస్తూ, అభ్యాసం, పట్టుదల, క్రమశిక్షణ అనే మూల సూత్రాలను పాటించడం ద్వారా వారు గొప్ప విజయాలను సాధించగలరని పేర్కొన్నారు.

**పరీక్షా ఫలితాలు ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, వారిని మరింత ప్రోత్సహించారు. తదుపరి తరగతులకు చెందిన విద్యార్థుల అత్యుత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థుల వివరాలు:

5వ తరగతిలో..77% - ఎం. ఈశ్వర్ వినయ్ 65% - అన్ష్ నాగనమోని
50% - స్నృతికా ఆరా
6వ తరగతిలో.. 88% - తనిష్ గజులపాటి, 85% - ప్రజ్ఞాన్ సందేశ్
83% - పి. శ్రీ సుధీక్ష కల్లా
7వ తరగతిలో 86% - ప్రహ్లష్ జోగి, 78% - పారా కార్తీక్ వైభవ్
78% - ఆలిస్ క్యాషోనా తెనాలి, 65% - కావ్య గంధమల్లా
8వ తరగతిలో.. 90% - మిషిత శ్రీ బొబ్బిలి, 88% - వసంత జాతవత్
87% - వర్షిని బొమ్మక్
9వ తరగతిలో.. 83% - రాధికా చౌదరి, దేవి ప్రియ కొలిచెలిమ
75% - సాత్విక్ అనంత్న 73% - హర్షిత రెడ్డి. బి, 73% - అరుణ్ రెడ్డి గోపిడి


ఈ ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం అధ్యాపక బృందం హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తోంది. విద్యార్థుల కృషి, సమర్పణ, వారి తల్లిదండ్రుల సహకారం ఈ విజయానికి దోహదం చేశాయి.

**లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ విద్యా రంగంలో మార్గదర్శకత్వం**

లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ బోడుప్పల్ బ్రాంచ్ విద్యార్థులకు సుస్థిరమైన ప్రాక్టికల్ అనుభవాలను అందిస్తూ, బలమైన మద్దతు వ్యవస్థతో యువ మేధావులను పెంపొందించ డంలో నిరంతరం శ్రమిస్తోంది. చైర్మన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి నేతృత్వంలో, విద్యార్థులు కేవలం పుస్తక విద్య మాత్రమే కాకుండా, ఆలోచనాత్మకంగా అభివృద్ధి చెందేలా, భవిష్యత్తులో పోటీ పరీక్షలకు సిద్ధపడేలా ప్రేరణ పొందుతున్నారు.
భవిష్యత్తులో కూడా ఇలాంటి వినూత్న కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ, విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించేందుకు లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ అంకిత భావంతో ముందుకు సాగుతుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు అందరూ కలిసికట్టుగా ప్రయాణిస్తే, విజయాన్ని సాధించడం మరింత సులభం అవుతుంది.

**విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచడమే మా లక్ష్యం - లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్**

ఐదవ తరగతి ఎం. ఈశ్వర్ వినయ్ 77%
తనిష్ గజులపాటి 6వ తరగతి 88%
ప్రజ్ఞాన్ సందేశ్ 6వ తరగతి 85%
పి శ్రీ సుధీక్ష కల్లా 83 % 6వ తరగతి
7వ తరగతి ప్రహ్లష్ జోగి , 86%
పారా కార్తీక్ వైభవ్ 7వ తరగతి 78%
ఆలిస్ క్యాషోనా తెనాలి 7వ తరగతి 78%
మిషిత శ్రీ బొబ్బిలి 8వ తరగతి 90%
వసంత జాతవత్, 8వ తరగతి 88%
వర్షిని బొమ్మక్ 87% 8వ తరగతి
9వ తరగతి రాధికా చౌదరి, 83%
దేవి ప్రియ కొలిచెలిమ 9వ తరగతి 83%
9వ తరగతి సాత్విక్ అనంతర 75%
9వ తరగతి హర్షిత రెడ్డి. బి. 83%



# ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక

- పీఏసీ చైర్మన్ , శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- ఎల్లమ్మబండ ఈద్గాలో ఇఫ్తార్ విందుకు హాజరైన పలువురు ప్రముఖులు

**కూకట్ పల్లి, మార్చి 28, (నవభూమి ప్రతినిధి) :** ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. పవిత్ర రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని శుక్రవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఈద్గా లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అన్నారు. రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని అభిలషించారు. ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు షౌకత్ అలీ మున్నా, సైద్ భాయ్, ముజీబ్ భాయ్, ఇస్మాయిల్, షాబీర్ సబ్, ఖైసర్, సుల్తాన్, రసూల్, చిన్న మున్నా, ఖలీల్, పలువురు ముస్లిం సోదరులు, మహిళ సోదరీమణులు పాల్గొన్నారు.





# కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పి.గోవర్ధన్ రెడ్డి హ్యాట్రిక్ విజయం

## శుభాకాంక్షలు తెలిపిన పలువురు న్యాయవాదులు



**కూకట్‌పల్లి, మార్చి 28, (నవభూమి ప్రతినిధి) :** ప్రతిష్టాత్మకంగా జరిగిన కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పి గోవర్ధన్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించారు. గురువారం కూకట్ పల్లి కోర్టు ఆవరణలో ఎన్నిక లను నిర్వహించారు. పి.గోవర్ధన్ రెడ్డి తన సమీప ప్రత్యర్థి జి.శ్రీనివాస్ రెడ్డి పై 96 ఓట్ల మేజార్టీతో గెలుందారు. ఈ ఎన్నికల్లో గోవర్ధన్ రెడ్డికి 359 ఓట్లు పోల్ కాగా, తన ప్రత్యర్థి జి.శ్రీనివాస్ రెడ్డికి 263 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షులుగా కె.బీమయ్య తన ప్రత్యర్థి బీ.సత్యనారాయణపై 26 ఓట్ల మేజార్టీతో గెలుపొందారు. బీమయ్యకు 240 ఓట్లు పోలు కాగా తన ప్రత్యర్థి సత్యనారాయణకు 224 ఓట్లు వచ్చాయి. ప్రధాన కార్యదర్శిగా ఎస్. హర్షవర్ధన్ రెడ్డి తన సమీప అభ్యర్థిపై గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా ఎన్నికైన గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. బార్ అసోసియేషన్ సభ్యుల అభ్యున్నతి తో పాటు మిగిలి ఉన్న నూతన కోర్టు నిర్మాణ పనులకు పాటుతానన్నారు. ఇచ్చిన హామీలను అమలు పరిచేలా కృషి చేస్తానన్నారు. గోవర్ధన్ రెడ్డి హ్యాట్రిక్ విజయం పట్ల పలువురు న్యాయవాదులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పెంపు!?

**హైదరాబాద్-నవభూమి:** లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) రుసుములో ప్రభుత్వం ఇచ్చిన రాయితీ గడువు ఈ నెల 31తో ముగియనుంది. తొలుత నత్తనడకన సాగిన ఈ ప్రక్రియ.. రుసుములో 25% రాయితీ ఇవ్వడంతో ఊపందుకుంది. అయితే గడువు దగ్గరపడడంతో దరఖాస్తుదారులు క్యూ కడుతున్నారు. రాయితీ గడువును నెల రోజుల పాటు పొడిగించాలని కోరుతున్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లోనూ కొందరు ఎమ్మెల్యేలు ఎల్ఆర్ఎస్ గడువు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల విషయంలో మహబూబ్‌నగర్ జిల్లా నుంచి మంచి స్పందన వచ్చింది. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఏప్రిల్ నెలాఖరు వరకు రాయితీ గడువు పెంచాలని సభలో ప్రభుత్వాన్ని కోరారు. దరఖాస్తుదారులు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం గడువు పెంచే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఏప్రిల్ నెలాఖరు వరకు పెంచే అవకాశం ఉన్నట్లు సమాచారం. 2020లో ఎల్ఆర్ఎస్ కింద 25.68 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 20 లక్షల మందికి రుసుము చెల్లించాలంటూ లేఖలు పంపారు.
పెద్దగా స్పందన లేకపోవడంతో ప్రభుత్వం 25 శాతం రాయితీ పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నెల 31 వరకు రాయితీ పథకం అమల్లో ఉందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్ని జిల్లాల్లో దరఖాస్తుదారులకు సమాచారం పంపారు.